# జమీన్ రైతు

4—1—46 :: శుక్రవారం


## స్వవిషయం

నేటితో జమీన్ రైతుకు పదునారు వత్సరములు నిండినవి.

జమీందారీ రైతుగ పుట్టి, జమీన్ రైతుల యువశక్తి సేవించి, ఆంధ్రదేశంలో అజేయమైన జమీన్ రైతు వుద్యమాన్ని నిర్మించి, జమీందారుల నిరంకుశత్వమును ప్రతిఘటించుటకు అవసర పోరాటములనైతము నల్పి, జమీన్ రైతుల శక్తిని ప్రకటించుటలో యధోచితకృషిసల్పింది.

ఆదినుండి కాంగ్రెసననుసరిస్తూ, కాంగ్రెస్ విజయమునకు 1937 ఎన్నికలందఖండప్రచారంసల్పి, జాతీయనాయకులకుఠాశీస్సులతో విప్లవజ్యోతిని మార్మూల గ్రామాలలోనైతం వెల్గించి, రైతాంగవర్గచైతన్యము పెంపొందించుటయందు సఫలీకృత కాగల్గుచున్నది.

భారతవిప్లవ వీరపురుషోత్తముడుబాపూజీ 'రైతుకూలీ ప్రజారాజ్యమే కాంగ్రెసు ఆశయము'ని చేసిన ప్రకటనాబలంతో, యినుమడించిన శక్తితో, ధర్మరాజ్య సంస్థాపనకు జమీన్ రైతుకృషి సల్పునను దీక్షను పునరుద్ఘాటిస్తూ, యితోధికముగ జమీన్ రైతు నాదరించవలెనని యీ 17 వ జన్మదినోత్సవ మదినమున ఆంధ్ర రైతాంగమును, పాఠకలోకమును మీ జమీన్ రైతు కోరుచున్నది.

## సూళూరుపేట పోలీసు దౌర్జన్యం

మా ప్రతినిధి గూడూరు నర్సారెడ్డి సూళూరుపేటకు పోయివున్న సందర్భంలో 28 తేది ఉదయం దారినపోతున్నవాడ్ని సబ్ యిన్‌స్పెక్టరు పిలిపించి సూళూరుపేట లక్కీబోర్డువార్త జమీన్ రైతులో ప్రకటించడానికి నీవు కారకుడవని నానా చండాలంగా తిట్టి కానిస్టేబిల్సుద్వారా నర్సారెడ్డిని కొట్టించినారట. ఇట్టి అకార్యంచేసినందుకు సబ్ యిన్‌స్పెక్టరుచర్యను తీవ్రంగా గర్హిస్తున్నాము. తమకుతెలిసి లక్కీబోర్డులాటి జూదాలు జరుగుతుంటే ఆపలేకపోవడమేగాక యిలాటి వార్తలనుభయపెట్టి పత్రికలలోగూడా ప్రచురణగాకుండా చేయడానికి ప్రయత్నించుట ఘోరనేరము. ప్రజాప్రభుత్వాలు రానున్న యీసమయంలో గూడా ఈలాటిదౌర్జన్యాలుకొనసాగడం గావలెను. ఈ విషయాన్ని గూర్చి పైఅధికారులు తగుచర్య తీసుకొందురుగాక. —పత్రికాధికారి.

## కడపటి వార్తలు

భార్య చెంగమ్మను, ఆమెను వుంచుకొన్న నారాయణనాయకుని 22.10.45 రాత్రి ట్రంకురోడ్డు హోటలులో హత్యచేశాడన్న నేరానికి సెషన్సుజడ్జి 4 తేది పీరయ్యదేవరకు 5 సం॥ కఠినశిక్ష విధించెను.

## జై హింద్ : శుభవార్త

ఆజాద్ హింద్ ఆఫీసర్లు షానవాజ్, సైగాన్, ధిల్లాన్ గారలకు విధించిన ద్వీపాంతర శిక్షను ప్రభుత్వ పాలసీననుసరించి సర్వసేనాని సంపూర్ణముగ రద్దుచేసి, వారిని విడుదల చేశారు.

## బోస్ బతికివున్నాడా?

నేతాజీ బోస్ రష్యాలో దాగియున్నాడని వదంతి. గాంధీజీ గూడ "బోస్ మరణించాడనే వార్తను నేను నమ్మను. ఎక్కడో దాగియున్నాడనే నానమ్మకం" అని అంటున్నాడు.

# నెల్లూరు జిల్లాలో కఱువు

దర్శితాలూకా: మెట్టపైర్లు బాగాలేవు. చెర్వులకు రిపేర్లు బొత్తిగా లేనందున నీళ్లులేవు. వరినాట్లకు తెగుళ్లు. యీసంవత్సరము పంటచాలదు. బియ్యం కోటాలు జాస్తికావాలి. బీదలు కూలిదొరకక బాధపడుతున్నారు. —బ్రహ్మారెడ్డి.

పొదిలెతాలూకా: మెట్టపైర్లు బాగాలేవు. చెర్వుల రిపేర్లు సున్న. కూలీలకు గింజలు దొరకడంలేదు. యితర చోట్లనుండైనా గింజలు తెప్పించకపోతే ప్రజలు బాధపడుతారు. వచ్చే బియ్యంకోటాలు స్టాకుచేసి అమ్మడంలేదు. —కొంగర్ల రామిరెడ్డి

కనిగిరితాలూకా: జొన్నపంటసున్న. పశువులకు మేతసున్న. గింజలు ఇతరచోట్లనుండి తెప్పించకపోతే ప్రజలబాధ వర్ణనాతీతం. —పా. మ. రెడ్డి.

కందుకూరుతాలూకా: చెర్వులక్రింద వరిపైరు ఎండిపోయింది. బియ్యానికి ప్రజలు నానాబాధలు పడుతున్నారు. అధికార్లు పంకక్కుండా వున్నారు. —గుర్రం చంచయ్య.

కావలితాలూకా: ఈసంవత్సరము రెండే పదునులు మాత్రమే వర్షం. చెర్వుల్లో చారడు నీళ్లులేవు. మేత అసలేలేదు. వరిక పంటకూడా పండదు. ప్రతి గ్రామంలో తిండిగింజల సంపాదనే పెద్దసమస్య అయింది. —వెంకటేశ్వర్లు.

ఉదయగిరితాలూకా: అనావృష్టివల్ల పైర్లుపోయాయి. ఈతాలూకాఅంతా వర్షంమీద ఆధారపడేది. మొదట వర్షాలులేనందున పైర్లు కొన్నిచోట్ల అసలు వేయనేలేదు. వేసినది వర్షంలేక మాడిపోయినాయి. గింజలు దొరకక నానాబాధలు పడుతున్నారు. —గురిజాల వెంకట్రామయ్య

నెల్లూరుతాలూకా: పడమటి గ్రామాల్లో కరువు. తూర్పుగ్రామాల్లో నీరులేక పైర్లు ఎండిపోతున్నవి. ఇంజనీరింగు శాఖవారు నీళ్లు బాగా వదలడంలేదు. —మనుబోలు సుందరరామిరెడ్డి.

రాపూరుతాలూకా: 10, 15 గ్రామాలల్లో కొద్దిగా జొన్నపంట పండుతుంది. తక్కినగ్రామాల్లో పైర్లుసున్న. పశువులకు మేతలేదు. గింజలుదొరకక నానాబాధలు పడుతున్నారు, అధికార్లుసహాయపడటంలేదు. —బి. వెంకటసుబ్బారెడ్డి, మల్లిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

గూడూరుతాలూకా: గూడూరుటౌనులో 15 వేల జనాభావుంది. తరిమ్మాచోట్ల మైకాకూలీలు 60 వేలు వున్నారు. పంటలులేవు. రైతులవద్దధాన్యంలేదు. ఈ మర్చ్ సాంకెంజర్లకు రెండురోజాలనుండి గింజలు లేక పస్తున్నారు. —గుర్వేటి సుబ్రహ్మణ్యం.

సూళ్లూరుపేటతాలూకా: వర్షాలులేవు. పంటలు సున్న. నీరున్నచోట్లలో తెగులువల్ల కొంతపైరు పోయింది. దొంగ కోమటివస్తున్నారు. పల్లెలవాండ్లు గింజలుదొరకకతాలూకాసెంటర్లకెగబ్రాకుచున్నారు. మనిషికి రోజుకు 12 గంటలు కనిపెట్టుకొనివున్నా ¼ శేరు దొరకడంలేదు వస్తులతో మాడుచున్నారు. —వేనాటి మునుస్వామిరెడ్డి.

నాయుడుపేటతాలూకా: బియ్యందొరకక ప్రజలు పలు పలు మాడుచున్నారు. వర్షాలులేవు. పంటలు బొత్తిగా పోయినాయి. యిక్కడనుండి అధికార్లు ధాన్యం ఇతరచోట్లకు తీసుకపోతున్నారు. వుదయం 6 గం॥నుండి సాయంత్రం 6 గం॥వరకు కాచుకొనివున్నా గింజలు దొరకడంలేదు. —మురియాల గోవిందు, రావు వెంకటసుబ్బయ్య.

వెంకటగిరితాలూకా: పైర్లులేవు. ఎండిపోయిన పైర్లు కొందుకొని అమ్ముకొంటున్నారు. జరాదారులకు పరమ్మత్తులుసున్న. గింజలకు కటకటగావుంది. రేషనుకార్డులు అములులో పెట్టిందాడుకొనిస్టాకుసున్న. దొంగలంగావుంది. —శ్రీ గురువారం.

జిల్లాలో కాటకపరిస్థితులు చాలాతీవ్రంగావున్నవి. సూళూరుపేటడివిజనులో బియ్యపు కరువునుగూర్చి కలెక్టరుకు 26 పెటిగ్రాములు వచ్చినవి. 27 తేది మహానందిగారు కలెక్టరునుచూచిరి. 8 తేది గోపాలరెడ్డి, బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి, షణ్ముగంగారలు కలెక్టరుగారిని దర్శించి జిల్లా కరువుపరిస్థితులు నివేదించిరి. కలెక్టరుగూడా అదే కృషిలో వున్నట్లుచెప్పారట. మరుండు సూళూరుపేటకు 880 బస్తాల బియ్యము ఎగుమతిచేయుచున్నారు.

నెల్లూరుజిల్లా జమీన్ రైతు సంఘంవారు 4 తేది కలెక్టరువద్దకు రాయబారంవెళ్లి మిర్చిర జమీందారీ పరిస్థితులనుగూర్చి మెమోరాండం సమర్పించారు. అన్ని విషయాలు శ్రద్ధగావిని అవసర చర్య తీసుకుంటామన్నారు.

జిల్లాలో అంతటా బ్లాక్ మార్కెట్ వ్యాపించి ధాన్యంధర 300 రూ. వరకు పెరిగింది కొన్నిచోట్ల.


నిశిత మానవ జీవిత విమర్శనఖండం



గుబ్బి: హేమరెడ్డి మల్లమ్మ

జయమ్మ.. హొన్నప్ప భాగవతర్... వీరన్న... నటించినది...

విడుదల 14 జనవరి

| | | | |
|---|---|---|---|
| బెజవాడ .... .... | మారుతి సినిమా | తెనాలి .... .... | రత్నాటాకీస్ |
| గుంటూరు .... .... | రాధాకృష్ణ టాకీసు | ఏలూరు .... .... | కేసరి పిక్చర్ పేలెస్ |

*Sub Distributors:* CHAMRIA TALKIE DISTRIBUTORS, Bezwada.

## నెల్లూరు ముచ్చట్లు

—•—

జిల్లాబోర్డు మీటింగు 8 తేదీన.

* * *

మన్నారపు రామనాయుడుగారికి రావుసాహెబ్ బిరుదు వొచ్చింది.

* * *

యూరాం వెంకటసుబ్బయ్య శెట్టి ఓవర్‌టిన్, హార్లిక్సు పెట్టుకొని లేదన్నందుకు, చీకటి మార్కెట్లో హెచ్చురరకు అమ్మినందుకు గణపతినాయుడుగారికోర్టు 31 తేదీ శెట్టిగారికి వెయ్యిరూపాయలు, మూడుమాసాలు కఠినశిక్ష విధించింది. ఇది స్పెషల్ డి. ఎ. టి.ఓ., కె. సుబ్రహ్మణ్యంనాయుడుగారికృషి.

• • •

అప్పారావు వర్ ఇన్‌స్పెక్టరు జోడిగాడితోటలో 2 తేది 22 మంది దీప్లాటమురాను పట్టుకున్నారు. అప్పుడే 8 మందికి పదిహేనేసిదినాలశిక్ష. తక్కిన వారికి పదిహేనేసి రూ॥ జుల్మానా విధింపబడ్డది.

• • •

తేపరిపత్రిక సంపాదకులు పి. వి. సుబ్బారావుగారు జైలునుండివిడుదలై 14 తేది నెల్లూరువచ్చిరి.

• • •

గూడూరుహరిజనసీటుకు పావల్ఎలక్షనుకు నామినేషన్ 28-1-46 తేది. పరిశీలన 31-1-46 తేది. పోలింగు 14-2-46 తేదీనను వుంటుందని తెలుస్తున్నది.

• • •

పార్లమెంటరీ బోర్డుకు ఎ. సి. సుబ్బారెడ్డిగారిని యెన్నుకొన్నారు.

మన జిల్లాజనరల్‌సీట్లు 4 కి. 18 దరఖాస్తులు వొచ్చాయి.

నెల్లూరు జిల్లాలో కాంగ్రెసు సభ్యులసంఖ్య 29,876.

అనాధ శిశుశరణాలయానికి శ్రీవసంతకోకిలం పాటకచ్చేరి వల్ల 16 వేలు మిగిలింది.

* * *

నెల్లూరు బండ్లవాళ్ల సంఘం 2 తేది సమావేశమై అధ్యక్షునిగా మన్నేపల్లిని, కార్యదర్శిగా రొక్కం సుబ్బయ్యను యెన్నుకొన్నారు.

నెల్లూరుజిల్లా మోటారు యూనియన్‌వారు సమావేశమై వకీలు పి. వి. నరసింహంగారిని గౌ. కార్యదర్శిగా ఎన్నుకొనిరి.

• • •

త్రైనల్లు, కండక్టర్లు, నౌకరికి తెయుణావిశే, మేనేజరు లంచానికి తెయుజూపతారటనే ఏ సర్వీసులో నండీ? ఓనర్లు మెత్తగా వున్నరోల్లే హూజూరుల రాజ్యం యింతేకదా!

ఏటేరియా సర్వీసులో యుకనైనా రిలీఫ్‌యిచ్చి పనివాళ్ళ ప్రాణాలను కాపాడమని యూనియన్ అధ్యక్షులడుగుతున్నారు. కోర్కె న్యాయమైనదే.

### నెల్లూరు రెడ్‌క్రాస్

ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ, నెల్లూరుబ్రాంచి, ప్రతిసంవత్సరం అనాధ శిశుశరణాలయంలో 50 మంది పసిబిడ్డలకు పుష్టిగా పాలువగైరా సప్లయిచేస్తున్నారు. ముగ్గురు వైద్యురాండ్రు అవసరసహాయం చేస్తున్నది. సంవత్సరం ఒకనర్సు సేవ లభ్యమయ్యే యేర్పాట్లుచేశారు. మ్యునిసిపాలిటీ వుద్యాన. బాలిక ఆసుపత్రికి అనుకొనివున్న స్థలం 25 సంవత్సరాలకొరకు చిక్కింది కాన భవననిర్మాణకృషి ప్రారంభించనున్నాము. ఉదారులు విరివిగా తోడ్పడవలెనని కోరుచున్నాము.

—రాజం రామస్వామిపతి,
అధ్యక్షిణి.

### నెల్లూరుజిల్లా జమీన్‌రైతుమహాసభ.

నాయుడుపేటలో. జనవరి ఆఖరువారంలో.

బుర్రకథలు, వ్యవసాయప్రదర్శనం గూడా వుంటవి. వివరాలు తర్వాత—

నాయుడుపేటలో 9 తేది సాయంత్రం 3 గంటకు ఆ తాలూకాలోని అభిమానులంతా కూడి, ఆహ్వానసంఘము నేర్పరుస్తారు.

• • •

కనిగిరి బస్‌వర్కర్లందరు ప్రతిరోజూ తాలూకాఆఫీసుకు పోయి బియ్యంతెచ్చుకోవడానికి ఇబ్బందిపడుతున్నాము. నెలతర్వాలియ్యమంటారు. చురుకైన తహశీల్దారున్నారు ఇంతమాత్రం చేయలేనంటారా?

ఇందుకూరుపేట ఓవర్‌సీయర్‌గారూ! తమ కథ అంతా విన్నాము. అనవసరంగా చేతగానివారూ మా రైతులుగాని, తాముకారు.

పోనీగాని టీపార్టీకి రైతులవద్ద తామెంత వసూలు చేశారు? ఎంత ఖర్చుపెట్టారు? యీ ఒక్క విషయమన్నా చెపుతారా? అబ్బా! మాగుంటెలు వసులు యున్నవి కదయ్యా తమచరిత్ర వింటుంటే!

• • •

యుల్లపల్లి హారవత్య కళాకాంపివారాలు వచ్చేమాట.

—కొరవటి.వ పేటలో



### సంక్రాంతి వస్తున్నది

★

మీరు కోరిన ఖద్దరంతా మీ అభిమానపు అంగటికి వచ్చి తీసికోండి.

సరసమైన ధరలు.

నీలిశెట్టి రామసుబ్బరావు,
(శుద్ధ ఖద్దరు వస్త్రాలయం)
భారతీమార్టు ఎదుట
ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.



నెల్లూరు డిస్ట్రిక్టు మునసబుకోర్టులో
O. S. 518 of 39.

వాది: పేరగిరి పద్మావతమ్మ
ప్రతివాదులు: కొక్కు. చినవెంకటస్వామిరెడ్డి,
2 ఆ. సర్వారెడ్డి

పైనేబరులో వాది ప్రతివాదులమీద పొంది యుండు డిక్రీదాఖలా అమమానంలిస్తి యీ క్రింద వమూదైన స్థిరాస్తిని 4-2-46దిన నెల్లూరు జిల్లాకోర్టు వద్ద యేలంవేయబడును.

ఆస్తి వివరం.

వెంకటగిరిడివిజన్ యిలాకా కాంపాలెం—

(1) మాగాణి-రెడ్డిమాన్యం సర్వే నె 70 రు 4.18 లో 0.50½ టు.

(2) ముఠాం పైటితోట 62 పట్టా దాఖలా 1⅓ గుంటలో ⅓ గుంట

(3) ముఠాం గులాంబి సాహెబుతోట 63 పట్టా దాఖలా 0.04 టులో 0.47 (షరా:- యిందులో వుండే చెట్లుసహా)

(4) ముఠాం యిస్లాంతోట 1 గుంటలో సగం ½ గుంట.

ఎ. హనుమంతరావు - వాదిప్లీడరు.



# EMPLOYERS!

*Are you planning to expand your business?*

**DO YOU NEED TRAINED HANDS?**

The SERVICES of experienced men are available

CONSULT THE NEAREST EMPLOYMENT OFFICE

*AT*

*C. A. M. High School Hostel Buildings,*
NELLORE.





# సంక్రాంతికి

మీ తృప్తి, ఆనందము కొరకు
ప్రత్యేక యేర్పాట్లు జరిగినవి.

| సిల్కులో | మిల్లులో | చేనేతలో |
| --- | --- | --- |
| చీరలు | ? | పోటీలేని |
| షర్టింగు | | శిల్ప నిర్మాణము |
| కోటింగ్ | | జూపునవి. |

అవి ఆటుండనిచ్చి మా ఫ్యాన్సీరకములో!

★

అన్నీ, కంపెనీపేరు ఎలిగెంటు (సౌందర్యము) ను ఋజువు చేయగలవని హామీ యిస్తున్నాము.

ఎలిగెంటు స్టోర్సు

ట్రంకురోడ్డు :: నెల్లూరు

